@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TS-27-0016491
వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
హైదరాబాద్
గురువారం 3 ఏప్రిల్ 2025
సంపుటి : 2
సంచిక : 268
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
9515342857, 8919771016

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

- బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగిరావాలి, లేకుంటే..: రేవంత్‌రెడ్డి
- బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి
- దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం
- అందుకే కేంద్రం కుట్రపూరితంగా జనగణన కూడా చేయడం లేదు.




న్యూఢిల్లీ

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఆమోదిస్తే.. గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటని ప్రధాని మోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకమన్న ఆయన.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జంతర్ మంతర్‌లో జరిగిన బీసీ సంఘాల పోరు గర్జనలో పాల్గొని ఆయన ప్రసంగించారు. బీసీల లెక్క తేలకుండా రిజర్వేషన్లు ఇవ్వలేమని కోర్టులు చెబుతున్నాయి. లెక్కలు పక్కగా తీస్తేనే బడుగులకు న్యాయం జరుగుతుంది. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. అందరి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అందుకే అధికారంలోకి వస్తే కులగణన చేయిస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. జనగణనతోనే కులగణన చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం. అందుకే కేంద్రం కుట్రపూరితంగా - మిగతా3లో



## వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

- కానీ 163 కోట్లేనా?
- వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడి
- రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే
- అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారు
- అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోంది



## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే

- రెండో స్థానంలో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్
- మూడో స్థానంలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్
- 18వ స్థానంలో అదానీ, అంబానీలు
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా.. విడుదల



## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్

- భారత నౌకాదళం స్వాధీనం
- అనుమానాస్పద నౌకలను తనిఖీ
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర
- ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్

# ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

- హెచ్‌సీయూ భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని
- టీజీఐఐసీ)కి బదిలీ చేసి, చదును చేయడాన్ని వెంటనే ఆపాలని హైకోర్టులో పిల్ దాఖలు
- కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కీలక ఆదేశాలు జారీ
- కంచ గచ్చిబౌలి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపాలి




హైదరాబాద్

తెలంగాణ హైకోర్టులో కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా పడింది. రేపు మధ్యాహ్నం 2:15కి వాయిదా వేసింది. రేపటి వరకు హెచ్‌సీయూ భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు అటవీ భూములను తెలంగాణ ఇండ్రస్టియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ)కి బదిలీ చేసి, చదును చేయడాన్ని వెంటనే ఆపాలని హైకోర్టులో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ కె.బాబురావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. 'సర్వే నంబర్ 25లోని కంచ గచ్చిబౌలి - మిగతా3లో



## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం!

- ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు హాజరు
- ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం
- మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలి
- మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలి



## హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

- నాలుగురోజుల క్రితం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో వేల కోళ్ల మృత్యువాత
- అప్రమత్తమైన వైద్య శాఖ అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించారు.
- బర్డ్ ఫ్లూ వల్లే ఆ కోళ్లు మృత్యువాత పడినట్లు నిర్ధారించారు
- కోడి గుడ్డు కూడా ఎవరికీ అమ్మొద్దు అని పౌల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

- మేం అన్నీ ఆలోచించే కోర్టు ధిక్కార నోటీసులు ఇస్తున్నాం
- అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు
- అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది
- అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి

న్యూఢిల్లీ

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీలు మారినా ఉప ఎన్నికలు రావు అని రేవంత్ చేసిన వ్యాఖ్యలను బుధవారం విచారణలో ప్రత్యేకంగా ప్రస్తావించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలే చేసింది. పవిత్రమైన చట్టసభలో ఈ వ్యాఖ్యలు చేయడం... రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను సీఎం హోదాలో ఉన్న వ్యక్తి అపహాస్యం చేయడం కిందకే వస్తుంది. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయకుండా సీఎంకు హితవు చెప్పండి. ఎట్టిపరిస్థితుల్లో ఈ తరహా వ్యాఖ్యలను ఉపేక్షించబోం. అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుంది" అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారు. మేం అన్నీ ఆలోచించే కోర్టు - మిగతా3లో





## కాళ్ల బేరానికి మావోయిస్టులు

- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన
- గత 100 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి
- కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదన
- శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి
- అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం"

# వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి



**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు.

అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేదన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదని.. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని చెప్పారు. మత విశ్వాసాల విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి రిజిజు అన్నారు. వక్ఫ్ పాలకవర్గాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, మహిళలకు ప్రాతినిధ్యం తీసుకొచ్చేలా కొత్త బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలో సుమారు 40 సవరణలు చేశామన్నారు.గతేడాది ఆగస్టులోనే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ? జేపీసీ కి బిల్లును పంపింది. కమిటీ కొన్ని ప్రతిపాదనలతో బిల్లును ఆమోదించింది. కొత్త వక్ఫ్ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అక్కడ ఆమోదం పొందితే.. వెంటనే రాజ్యసభలో ఇంట్రడ్యూస్ చేయనున్నారు. ఎన్డీయేకు సంఖ్యాబలం ఉండటంతో.. వక్ఫ్ బిల్లుకు దాదాపుగా పార్లమెంట్ ఆమోదం లభించినట్టేనని చెబుతున్నారు.

పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి..

వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఉభయ సభల సంయుక్త కమిటీలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగినంగత చర్చ ఎన్నడూ జరగలేదు. జాయింట్ పార్లమెంట్ కమిటీ (ఉమ్మడి కమిటీ) సభ్యులందరికీ ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇప్పటివరకు అన్ని మతాలు, సామాజిక వర్గాల వారు మొత్తం 284 ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను కమిటీకి సమర్పించారు. 25 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు సైతం తమ అభిప్రాయాలను సమర్పించాయి" అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "...జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ మాకు కాంగ్రెస్ లాంటి కమిటీ లేదు. మాకు ప్రజాస్వామ్య కమిటీ మాత్రమే ఉంది, అది మేధోమథనం చేసి నిర్ణయం తీసుకుంటుంది. 'కాంగ్రెస్ కే జమానే మే కమిటీ హోతీ థి జో తప్పా లగతీ థి'. మా కమిటీ చర్చల ఆధారంగా చర్చిస్తుంది, మార్పులు చేర్పులు చేస్తుంది. మార్పులను అంగీకరించకపోతే, ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రయోజనం ఏమిటి?" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.వక్ఫ్ బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. బీజేపీ హైకమాండ్ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. లోక్‌సభకు విధిగా హాజరు కావాలని విప్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించినట్టు కేంద్రం వెల్లడించింది. జేడీయూ , టీడీపీ సూచనలను బిల్లులో పొందుపర్చినట్టు కేంద్రం స్పష్టం చేసింది. కాంగ్రెస్ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. నేడు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్లుపై మాట్లాడేందుకు ఎన్డీఏ కూటమికి 4 గంటల 40 నిముషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 4 గంటల సమయాన్ని కేటాయించారు.రాజ్యసభలో గురువారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతామని చెప్పారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం, ఆమోదించడం ఒకే రోజు జరిగిపోతుందని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని ఆరోపించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ . బిహార్ సీఎం నితీష్, ఏపీ సీఎం చంద్రబాబు బిల్లుపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర మతాలకు లేని నిబంధనలను ముస్లింలకు ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు.

# కాళ్ల బేరానికి మావోయిస్టులు



**న్యూఢిల్లీ :** మావోయిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. కనిపిస్తే కాల్చేసుడే. 2026 మార్చి కల్లా దేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శపథం చేశారు. అన్నట్టుగానే.. వారానికో ఎన్‌కౌంటర్. పదుల సంఖ్యలో అన్నలు హతమవుతున్నారు. గడిచిన 3 నెలల కాలంలో 130 మంది మావోలను లేపేశాయి ఆర్మ్‌డ్ ఫోర్సెస్. తుపాకుల గర్జనతో అడవుల్లో మరణమృదంగం మోగుతోంది. జవాన్ల టార్గెట్‌గా ల్యాండ్‌మైన్లు పెడుతున్నా.. బలగాలు ముందే పసిగడుతున్నాయి. అంత పక్కాగా సాగుతోంది కూంబింగ్ ఆపరేషన్. వరుస మరణాలు, ఎదురుదెబ్బలతో మావోయిజం అల్లకల్లోలం అవుతోంది. ఎర్రజెండాలు భయంతో వణికిపోతున్నట్టున్నాయి. అమిత్ షా దెబ్బకు ఉలిక్కిపడుతున్న మావోయిస్టులు.. లేటెస్ట్‌గా శాంతి చర్చలకు సిద్ధం అంటూ ముందుకొచ్చాయి. వందలాది మంది కామ్రేడ్లు నేలకొరిగాక.. ఉద్యమమే తుడిచిపెట్టుకుపోతుంటే.. ఇంతటి క్లిష్ట సమయంలో.. ఇంత ఆలస్యంగా శాంతి వచనాలు పలికితే ప్రయోజనం ఉంటుందా? అందుకు, అమిత్ షా ఒప్పుకుంటారా?శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటన విడుదల చేశారు. మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదలైంది. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని లేఖలో కోరారు. సానుకూలంగా స్పందిస్తే కాల్పులను విరమిస్తామని.. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం సృష్టించాలని లేఖలో కోరారు అభయ్.ఆపరేషన్ కగార్ పేరుతో సీఆర్‌పీఎఫ్, కోబ్రా, ప్రత్యేక బలగాలు కలిసికట్టుగా స్పెషల్ కూంబింగ్ చేస్తు?న్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్‌ను డైరెక్ట్‌గా డీల్ చేస్తున్నారు. అబూజ్‌మడ్‌లో మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. గత నెలలో ఒకే ఎన్‌కౌంటర్లో 30 మందికి పైగా మావోలు మరణించారు. ఆ తర్వాత మరో 10 మంది హతమయ్యారు. ఇలా ఫిబ్రవరిలో 40 మంది.. జనవరిలో 48 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు చంపేశాయి. గతేడాది ఛత్తీస్‌గడ్, దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్స్‌లో ఏకంగా 235 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఎప్పటికప్పుడు ఈ నెంబర్ పెరుగుతూనే పోతోంది. ఒకప్పుడు 14 రాష్ట్రాలలో ఉన్న మావో ఉద్యమం.. ప్రస్తుతం ఛత్తీస్‌గడ్‌కు మాత్రమే పరిమితమైంది.కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో టార్గెట్‌గా పోలీస్ బలగాలు అడవుల్ని జల్లెడ పడుతున్నాయి. అయితే, ఎంత గాలిస్తున్నా.. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మాత్రం చిక్కడు దొరకడు టైప్‌లో తప్పించుకుంటూనే ఉన్నాడు. కేంద్ర బలగాలకు చుక్కలు చూపిస్తున్నాడు. అబూజ్‌మడ్‌లో ప్రస్తుతానికి ఫుల్ యాక్టివ్‌గా ఉన్నది హిడ్మా ఒక్కడే. అతని కోసమే పోలీస్ వేట. ఎంతగా వెంటాడినా.. కుక్కలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో గాలించినా.. హిడ్మా మాత్రం దొరకట్లే. అతని కోసం ఏకంగా 125 గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. హిడ్మా హతమైతే.. ఇక దండకారణ్యంలో మావోయిజం అంతమైనట్టే. బహుషా అందుకే కాబోలు.. సడెన్‌గా మావోయిస్టులు శాంతి ప్రతిపాదనలో ముందుకొచ్చారు. కాల్పులు ఆపేస్తే.. తాము చర్చలకు వస్తామంటూ డీల్ తీసుకొచ్చారు. ఈ ఎత్తుగడ హిడ్మాను కాపాడుకోవడానికేనా? భద్రతా బలగాలది అప్పర్ హ్యాండ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో కాల్పుల విరమణకు కేంద్రం ఒప్పుకుంటుందా? అమిత్ షా అంత అమాయకుడా? చూడాలి ఏం జరుగుతుందో. కేంద్రం నో చెబితే మాత్రం.. అమిత్ షా చెప్పినట్టే వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిస్టులు మటాష్.

# డీలిమిటేషన్ సెగ.. ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశం దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు రేపుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టవద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవలే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు సమావేశం నిర్వహించి తీర్మానం చేశాయి. ఇందుకు సంబంధించిన మెమోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రధాని మోదీ ని కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి మార్చి 27వ తేదీన తాను రాసిన లేఖను స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై గత నెల 22న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశమైంది. తమిళనాడు రాజధాని చెన్నైలో తొలి సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి బీఆర్‌ఎస్ పార్టీ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎంపీలు, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఎట్టిపరిస్థితుల్లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయొద్దని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించేది లేదని ఈ సమావేశంలో తీర్మానించారు. రెండో సమావేశంలో హైదరాబా ద్‌లో జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**బెంగళూరు :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి, రన్యాతో ఏదో ఒక సమస్యను ఎదురవుతోందని, అందువల్ల, అతను విడాకులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా రన్యా రావుతో జతిన్ దూరంగా ఉన్నాడు. కాగా, అక్టోబర్ 6, 2024న బెంగళూరులోని బాస్టిన్ రెస్టారెంట్‌లో పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా రన్యా, జతిన్ కలుసుకున్నారు. వీరి నిశ్చితార్థం అక్టోబర్ 23, 2024న జరిగింది.వివాహం నవంబర్ 27, 2024న తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో గ్రాండ్‌గా జరిగింది. తరువాత, ఇద్దరు లావెల్లె రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. కానీ, వివాహం జరిగిన ఒక నెలలోనే రన్యా, జతిన్ మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. పెళ్లైన రెండు నెలలకే రన్యా దుబాయ్ వెళ్లింది. రన్యా తరచుగా దుబాయ్‌కు వెళ్తుండటంపై జతిన్ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవలు ప్రస్తుతం విడాకుల దశకు కూడా చేరుకున్నాయి. అయితే దుబాయ్ వెళ్లొద్దని జతిన్ ఎంత చెప్పినా రన్యా మాత్రం, తన స్నేహితుడు తరుణ్ తో కలిసి బంగారం అక్రమ రవాణా చేసేదని సమాచారం.తాజాగా రన్యా దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న ఆరోపణలతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆమె అరెస్టు తర్వాత, ఆఖీఎ అధికారులు ఆమె భర్త జతిన్ హుక్కేరిని కూడా ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తారేమో అని జతిన్ ముందుగానే హైకోర్టును ఆశ్రయించాడు. రన్యా రావుపై వచ్చిన ఆరోపణలతో జతిన్‌కు ఎలాంటి సంబంధం లేదని జతిన్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రభులింగ నవదగి కోర్టుకు వెల్లడించారు. పెళ్లైన నెలలోపే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు, తమ మధ్య నెలకొన్న విభేదాల కారణంగా విడాకులు కావాలని జతిన్ కోరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్



**న్యూఢిల్లీ:** సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్ఎస్ తార్కాష్‌ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 విడుదలైంది. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తొలిస్థానంలో నిలిచారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. మస్క్ తర్వాత ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ బుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచారు. ఆయన నికర విలువ 216 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 215 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో యూఎస్ టాప్‌లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో 902 మంది సంపన్నులు ఉన్నారు. ఆ తర్వాత చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. మరో భారతీయుడు గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఇక ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఫోర్బ్స్ జాబితాలో చేరారు. వీరిలో పలువురు హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## హైవేపై రెండు బస్సులు, కారు ప్రమాదం.. పలువురు మృతి



**ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బుల్ఢానాలో బుధవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. షీగాన్-కామ్‌గాన్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు.. బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన రెండు వాహనాలను మరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ధిక్కార నోటీసులు ఇస్తున్నాం. అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు. అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

గత బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని, పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. "వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారు. కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావు. గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉంది. స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయి. ఏవీ మారలేదు. అలాంటప్పుడు అప్పుడు పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు నేడు సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. ఇదివరకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయర్ల వాదనలు విన్నది. (బుధవారం) నాడు స్పీకర్ తరపున లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. స్పీకర్ చర్యలు తీసుకోవాలని సైతం ధర్మాసనం ఆదేశించలేదా, ఫిరాయింపుల అంశంపై స్పీకర్ చర్యలు తీసుకోకున్నా తాము చూస్తూ ఉండిపోవాలా అని



సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించింది. విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరఫు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. 'ఒక రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులపై మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఎలా ఇస్తుంది. స్పీకర్ కు రాజ్యాంగం విశేష అవకాశాలు కల్పించింది. వాటిని కోర్టులు హరించకూడదు. స్పీకర్ నిర్ణయం తీసుకున్నాక కోర్టులు దానిపై న్యాయసమీక్ష చేపట్టే అవకాశం ఉంటుంది. కానీ పలానా సమయానికి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు కోర్టులు చెప్పడం భావ్యం కాదు. కోర్టులు, ధర్మాసనాలు ఇచ్చే సూచనలు పాటించాలా.. లేదా అనేది విశేష అధికారం స్పీకర్లకు ఉంటుంది' అని ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.సకాలంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సూచించలేమా అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే కోర్టులో పిటిషన్ వేశారని ముకుల్ రోహత్గీ తెలిపారు. స్పీకర్ కు దీనిపై ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వకుండా, ఒక పిటిషన్ తరువాత మరో పిటిషన్ వేస్తూ పోయారని సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాయని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇప్పటికే ఏడాది ముగిసింది, మరో నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా.. ఇలాగే చూస్తూ ఉండిపోవాలా అని ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. పిటిషనర్ల ఇష్టానుసారం అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకోరని, గత ఏడాది మార్చి 18న పిటిషనర్లు స్పీకర్ కు ఫిర్యాదు చేయగా.. ఈ జనవరి 16న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని ముకుల్ రోహత్గీ అన్నారు.ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అంటూ ధర్మాసనం సెటైర్లు వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా, ఎందుకు జాప్యం జరిగిందని స్పీకర్ కు, తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే నోటీసులు ఇచ్చింది.

## బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

-మొదటిపేజీ తరువాయి



జనగణన కూడా చేయడం లేదు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయడం లేదు. మండల్ కమిషను కు వ్యతిరేకంగా.. కమండల్ తెచ్చిన చరిత్ర బీజేపీది.

దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. తెలంగాణలో 56.36 శాతం అని పక్కాగా తేల్చాం. ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డే జరుపుకుంటున్నాం. బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేశాం. రిజర్వేషన్ల పెంపు కేంద్ర పరిధిలోని అంశం. అందుకే కేంద్రానికి పంపాం. మేం తెలంగాణలో రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నాం. గుజరాత్‌లో ఇవ్వాలని కాదు. తెలంగాణలో రిజర్వేషన్లు ఆమోదిస్తే గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటి?. విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అమలైతేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

### బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

బీసీల రిజర్వేషన్లు పెంచాలనే కోరిక అసంబద్ధమైంది కాదు. అందుకు పలు పార్టీలు కూడా మద్దతు ఈ వేదికపై ప్రకటించాయి. ఎవరేం అనుకున్నా బీసీలకు మేం అడగా నిలబడతాం. మా రాష్ట్రంలో మేం పెంచుకుంటే.. మీకేంటి నష్టం. మేమంతా మద్దతు ఇస్తున్నా మీకు వచ్చిన నష్టమేంటి?. మీ కుర్చీ.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం అని మేం అనడం లేదు. మాకు మీ ప్రాణాలొద్దు.. 42 శాతం రిజర్వేషన్లు కావాలి. ప్రధాని మోదీ మా గుండె చప్పుడు వినాలి. రిజర్వేషన్లకు అనుమతిస్తే పది లక్షల మందితో మోదీకి సన్మానం చేస్తాం. మాకు అనుమతి ఇవ్వకపోతే దేశమంతా కార్చిలా ఉద్యమిస్తాం.

అధికారం, చట్టం మీ చేతుల్లో ఉందని మాపై ఆధిపత్యం చెలాయించాలని చూడకండి. బలం లేకపోయినా వక్ఫ్ బిల్లు తెచ్చారు...మరి బీసీ బిల్లుకు అభ్యంతరం ఏమిటి?. మేం సయోధ్యకు వచ్చాం. గల్లీలో వినిపించుకోవడం లేదని.. ఢిల్లీలో గళం వినిపించేందుకు వచ్చాం. యుద్ధభేరి మోగించే ముందు ఢిల్లీకి రావాలని వచ్చాం. రిజర్వేషన్ల పెంపునకు ఆమోదం తెలపాలి. ఆమోదించకపోతే ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం. చెప్పిన మాట వినకపోతే మా సత్తా చూపిస్తాం. తెలంగాణలో ఉద్యోగాలు ఇవ్వని తండ్రీకొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టాం. రిజర్వేషన్లపై దిగి రావాలి.. లేదంటే దిగిపోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలు వీళ్ల సంగతి తేల్చాలి అని రేవంత్ పిలుపు ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలనే డిమాండ్‌తో హస్తినలో బీసీ గర్జన జరగ్గా.. దేశవ్యాప్తంగా పలు పార్టీల అధినేతలు, ప్రతినిధులు హాజరై మద్దతు ప్రకటించారు.

# హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ వైరస్ కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలంలో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. నాలుగురోజుల క్రితం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో అప్రమత్తమైన వైద్య శాఖ అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించారు. తాజాగా, ఆ కోళ్ల రక్త నమూనా ఫలితాలు విడుదలయ్యాయి. బర్డ్ ఫ్లూ వల్లే ఆ కోళు మృత్యువాత పడినట్లు నిర్ధారించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు కోడి గుడ్లు కూడా ఎవరికీ అమ్మొద్దు అని పౌల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు.



### బర్డ్ ఫ్లూ మనుషులకు సోకుతుందా?

పక్షులకు వచ్చే జలుబు. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా టైప్ – ఏ వైరస్‌లు వ్యాధి కారకాలు. కోవిడ్%–%19 కారక కరోనా వైరస్‌లో మాదిరిగానే ఈ వైరస్‌లోనూ పలు రకాలు ఉన్నాయి. తక్కువ ప్రభావం చూపేవి కొన్ని.. అధిక ప్రభావం చూపేవి మరికొన్ని. రెండో రకం వైరస్‌లు కోళ్లు ఇతర పక్షులకు తీవ్రస్థాయిలో ప్రాణ నష్టం కలిగిస్తాయి. సాధారణంగా ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లను "హెచ్", "ఎన్"రకాలుగా వర్గీకరిస్తారు. సాధారణంగా ఈ వైరస్‌లు మనుషుల్లోకి ప్రవేశించవు కానీ.. కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర పౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ.

### మనుషులకూ సోకుతుందా?

మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు అరుదు. కానీ హెచ్5, హెచ్7, హెచ్9 రకాల వైరస్‌లు మాత్రం మనుషుల్లోకి ప్రవేశిస్తాయని ఇప్పటికే రూఢీ అయ్యింది. వైరస్ సోకిన పక్షులను తాకడం, వాటి స్రావాలతో కలుషితమైన ఉపరితలాలను ముట్టుకోవడం ద్వారా మనుషులకూ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. బాగా వండిన కోడిగుడ్లు, చికెన్‌లతో వ్యాధి సోకే అవకాశాలు లేవు.

### ఇతరులకు సోకుతుందా?

జలుబు లాంటి లక్షణాలే కనిపిస్తాయి. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి, వాంతులు, అతిసారం, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో న్యుమోనియా, శ్వాస సమస్యలు, మరణమూ సంభవించవచ్చు. మనుషుల నుంచి ఇతరులకు బర్డ్‌ఫ్లూ సోకదు.

### ఎలాంటి పక్షులకు సోకుతుంది?

కోళ్లు, బాతులు, హంసలు, నెమళ్లు, కాకుల వంటి పక్షులపై బర్డ్‌ఫ్లూ ప్రభావం ఉంటుంది. కోళ్లలో అతిసారం, కాలి పంజా ప్రాంతాలు వంకాయ రంగులోకి మారడం, తల, కాళ్లు వాచిపోవడం, వంటివి కనిపిస్తాయి. ముక్కు, ఊపిరితిత్తుల నుంచి వెలువడే ద్రవాల ద్వారా ఈ వ్యాధి పక్షుల్లో వ్యాపిస్తుంది. వ్యాధికి గురైన పక్షుల మలం తగిలినా చాలు. కలుషిత ఆహారం, నీరు ద్వారానూ వ్యాపిస్తుంది.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

బాగా ఉడికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. పౌల్ట్రీ రంగంలో పనిచేసే వారు వ్యక్తిగత శుభ్రతను కచ్చితంగా పాటించాలి. కోళ్లఫారమ్‌లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవడం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం, ఎన్95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం..!



భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచించారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని నేతలకు సూచించారు.

సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు




-మొదటిపేజీ తరువాయి

అడవిలో 30–40 జేసీబీలతో సర్కార్ చెట్లను తొలగిస్తోంది. హింసాత్మక అటవీ నిర్మూలనను ఆపాలి'అని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు..ప్రభుత్వం ఆ 400 ఎకరాలను చదును చేస్తున్న నేపథ్యంలో అత్యవసర విచారణ చేపట్టాలని తొలి పిల్ దాఖలు చేసిన వటా ఫౌండేషన్ (ఈఎన్‌పీవో) తరఫు న్యాయవాది ఒమర్ ఫారుక్.. ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం ముందు విజ్ఞప్తి చేశారు. మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేశారు. అభ్యర్థనను పరిశీలించిన తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనంరెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై బుధవారం విచారణ చేపట్టింది. ఇరుణ పక్షాల వాదనలు విన్న కోర్టు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని ప్రభుత్వానికి సూచించింది.

### తెలంగాణ అటవీశాఖకు కేంద్రం ఆదేశాలు

అదే సమయంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. కంచ గచ్చిబౌలి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపాలని తెలంగాణ అటవీశాఖ అధికారులకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం కోరింది. కోర్టు తీర్పులకు లోబడే ముందుకు వెళ్లాలని సూచించింది. అటవీ చట్టానికి లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపింది. నిజ నిర్ధారణ నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది.

# గురువు చంద్రబాబు బాటలో..
# శిష్యుడు రేవంత్‌రెడ్డి

కేసీఆర్ హరితహారం చేస్తే.. కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ వ్యవహారంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని.. తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి.. పోలీసులను అడ్డుకోవచ్చున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చున్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారని.. డ్రోన్ కేమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారన్నారు.

### హైడ్రా, రంగనాథ్ ఎక్కడా?

బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా ? అని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు తెలియదన్నారు. ఫోర్త్ సిటీలో, ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి



గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని.. 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుందని ధ్వజమెత్తారు. ఐటీ పార్కులు ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు..? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉందని.. గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో మూడు చెరువులు ఉన్నాయని.. హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. సేవ్ హెచ్‌సీయూ అనే స్లోగన్‌కు ఐదులక్షల మంది మద్దతు తెలిపారని.. ఐదు లక్షల మంది పేయిడ్ బ్యాచేనా? అంటూ ధ్వజమెత్తారు.

### మారణకాండను ఆపాలి..

బీఆర్ఎస్, కేటీఆర్‌పై విషం కక్కడం ఎందుకు%ొ%? ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ మద్దతు కోరడం విద్యార్థులు చేసిన తప్పా..? అంటూ నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీకి తెలియడం లేదా..? చెల్లింపుల కోసమే రాహుల్ గాంధీ మాట్లాడటం లేదా..? హెచ్‌సీయూలో జరుగుతున్న మారణకాండను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము కోర్టుల్లో ఫైట్ చేయకుండా తీర్పు వచ్చిందా ? అంటూ ప్రశ్నించారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పని ఏంటి..? అని నిలదీశారు. రైతుబంధు పేరు చెప్పి తెచ్చిన రూ.10వేలకోట్ల డబ్బులను కమీషన్లకు వాడుకుంటున్నారని.. మాట్లాడిన వాళ్లంతా గుంట నక్కలేనా..? గుంట నక్కలు అయితే జంతువులు కాదా..? తెలంగాణలో మీ లాంటి గుంట నక్కలు ఉన్నాయన్నారు.

## ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టండి: నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

- కడిపికొండ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వాల్వ్ ను తనిఖీ చేసిన మేయర్...
- వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన....





ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

నగరం లో నీటి సరఫరా తీరును పరిశీలించే క్రమం లో మేయర్ బుధవారం నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ తో పాటు ధర్మ సాగర్ నుండి 1000 ఏం ఎల్ డి డయా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే వాల్వ్ ను కడిపికొండ రాజీవ్ గృహ కల్ప ప్రాంతం లో మేయర్ ఆకస్మికం గా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాంపూర్ ఖిలా వరంగల్ ప్రాంతం లో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడినట్లు తన దృష్టికి రావడం జరిగిన నేపథ్యం లో కడిపికొండ ప్రాంతం లో వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని నీటి సరఫరా లో ఏర్పడ్డ అవాంతరాలకు గల కారణాలను అధికారులను మేయర్ అడిగి తెలుసుకొని మాట్లాడుతూ హన్మకొండ వరంగల్ ప్రాంతాలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఇరు ప్రాంతాలకు సమానం గా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని లీకేజీల ద్వారా నీటి వృథా జరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికపుడు అరికట్టి నీటి సరఫరా సక్రమం గా జరిగేలా ఏ ఈ లు నిత్యం క్షేత్ర స్థాయి లో పర్యటిస్తూ నీటి సరఫరా లో ఏర్పడే సమస్యలను పరిష్కరించాలని డి ఈ లు వారి పని తీరును పర్యవేక్షించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు శ్రీనివాస్ రవికుమార్ సంతోష్ బాబు మహేందర్ మాధవి లత డిఈ లు సారంగం కార్తీక్ రెడ్డి ఏ ఈ లు రామన్న మొజామిల్ మేనక హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల సరళి పర్యవేక్షణ

సాంఘీకం (సోషల్) పేపర్ కు 99.94 శాతం మంది విద్యార్థుల హాజరు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



బుధవారం, జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద గల సెయింట్ పాల్స్ పాఠశాలను సందర్శించి, పది పరీక్షల సరళిని పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తో లోపలికి ఎవ్వరినీ అనుమతించవద్దని పేర్కొన్నారు. అదే విధంగా ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేని చోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బుధవారం నిర్వహించిన సంఘీకం (సోషల్) పరీక్షకు జిల్లా వ్యాప్తంగా (6238) మంది విద్యార్థులకు గాను (6234) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. అలాగే నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, (99.94) శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మరణం పై అనుమానం కేసు దర్యాప్తును సిబిఐ కి అప్పగించాలి





ప్రముఖ క్రైస్తవ వక్త క్రీస్తు శేషులు ప్రవీణ్ పగడాల మరణం పై అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన కేసు దర్యాప్తును సిబిఐ కి అప్పగించాలని క్రైస్తవ పక్షమున హుజూర్నగర్ నియోజకవర్గ సేవకులందరూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో స్థానిక దైవజనులు పాస్టర్ ఊటుకూరి రాజు ఆధ్వర్యంలో నియోజవర్గ స్థాయి సేవకులు అందరూ పాల్గొన్నారు. వారి యొక్క మరణము అనుమానస్పదంగా ఉందని రెండు రాష్ట్రాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వీలైనంత త్వరలో ఆధారాలు సేకరించి తగిన న్యాయం చేకూర్చాలని వారి కుటుంబాన్ని క్రైస్తవుల తరఫున ఎల్లవేళలా సాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు నుంచి వచ్చిన పాస్టర్ బోయిని ప్రభుదాస్ మరియు గొల్లమందల బుజ్జి బాబు స్థానిక క్రైస్తవ నాయకులు కొర్నేలు బాబు ఇమ్మానియేల్ పల్లె రవికుమార్ కొమ్ము శీను జీవన్ సామెల్ ఏలియా ఏసుదాస్ ప్రభుదాస్ భాషా సిద్దయ్య ఇంకా అనేకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్







ఆధునిక టెక్నాలజీ తో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన

జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన

శుక్రవారం నాడు రాంపూర్ డంపింగ్ యార్డు ను పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు

హనుమకొండ /వరంగల్:

హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్ధాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు.

ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు.
ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు.







పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు.

మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబం గ్రామం బాగుపడుతుంది.

వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.
ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ప్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి.రవి

మహబూబాబాద్, ఏప్రిల్.2

జిల్లాకు నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వచ్చిన డాక్టర్ బి రవి బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ముందంజలో ఉండే విధంగా చూడాలన్నారు.
అనంతరం జిల్లా వైద్యాధికారి స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మచారిని మర్యాదపూర్వకంగా కలిశారు.
అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, మాస్ మీడియా సెక్షన్ అధికారులు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది, ఎన్ హెచ్ ఎం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి,డాక్టర్ ప్రమీల,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్



డాక్టర్,శ్రవణ్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ , జిల్లా టీఎన్జీవోల అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## జమతే ఇస్లామి హింద్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం







జమాతే ఇస్లామీ హింద్ సేవలు ప్రశంసనియమని సంస్థ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ అన్నారు.
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ జమాతే ఇస్లామీ హింద్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద మహిళలకు, యువతులకు ఉచితంగా కుట్టుమిషన్ల శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తాయని అన్నారు. ఎవరైతే తోటి మానవుల పట్ల దయతో ఉంటారో వారిని అల్లా కరుణిస్తాడని అన్నారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యం అయినా గొప్పదేనని జమాతే ఇస్లామీ హింద్ సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం.

- అన్నమో రామచంద్ర అనే కాలం పోయింది.
- దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం.
- పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం.
- పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి.
- త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం.
- ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే.
- ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.

ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట , మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు.

**ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ..**
**-కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ - దివాకర టి. ఎస్. అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ .. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

**పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు**

**ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకంపై విలేకరుల సమావేశాన్ని (ప్రెస్ మీట్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30 (ఉగాది రోజున) ప్రారంభించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారని, వాటి ద్వారా 2 కోట్ల 81 లక్షల 50 వేల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. అలాగే ఈ పథకం పక్కదారి పట్టకుండా, ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని (335) రేషన్ దుకాణాల ద్వారా (1,61,264) అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల వారీగా పలువురు లబ్ధిదారులకు ఈ సందర్భంగా సన్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇంఛార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీఎం సీఎస్ హతీరాం, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, శంకరయ్య, ఇతర సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్.అంబేద్కర్ మరియు ఉప ప్రధాని డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ కరపత్రం ఆవిష్కరణ

**హుజూర్నగర్ నియోజవర్గం ఆర్ అండ్ బి బంగ్లాలో డాక్టర్.అంబేద్కర్ మరియు ఉప ప్రధాని డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ కరపత్రం ఆవిష్కరణ చేయటం జరిగింది**



చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.నూతన విగ్రహాల ఆవిష్కరణ 11.4.2025న బహిరంగ సభ. ముఖ్య అతిథిగా ప్రారంభోత్సవానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు కావున తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలైనందున మొదటిసారిగా మన హుజూర్నగర్ నియోజక వర్గానికి వస్తున్నందున అటు సభను విజయవంతం చేయాలని. హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ కోరినారు. ఇట్టి కార్యక్రమంలో. రామ ప్రభాకర్. ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ. మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు. హుజూర్నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతి ర్యాల నాగయ్య. హుజూర్నగర్. మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్. మండల ఎంఎస్పి అధ్యక్షులు గుండెపంగు బాబు చింతలపాలెం మండలం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కనితి ప్రశాంత్. మఠంపల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరుగు ప్రభు. మఠంపల్లి మండలం ఎం ఎస్ పి అధ్యక్షులు కస్తాల వెంకటేశ్వర్లు. మంద వెంకటేశ్వర్లు. పట్టణ ప్రధాన కార్యదర్శి .మంద నాగరాజు. పట్టణ కోశాధికారి. సోంపంగు రవీంద్ర. పల్లె క్రాంతి. పెదమర్తి వెంకటనారాయణ . కస్తాల నగేష్. మేరిగా వంశీ. మేరిగా రవి. బరిగెల ఏసు పదం. మీసాల సాత్విక్. చిన్న పంగు నరేందర్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడిని సందర్శించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు కీర్తి రెడ్డి

మీ వార్త పరకాల ప్రతినిధి



రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ముదిరాజ్ ల కులదైవం పెద్దమ్మ తల్లి గుడి పదవ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కిర్తి రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి వెంట జిల్లా నాయకులు దాసరి తిరుపతి రెడ్డి నాయకులు ఐలి దేవేందర్ కటంకూరి సుధాకర్ రెడ్డి శంకర్ మరియు గుడి చైర్మన్ ముదిరాజ్ కుల సంఘ పెద్దలు తదితరులున్నారు

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న, 315,వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు,



బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న, 315,వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, యమగాని వెంకన్న, జి వెంకన్న, బక్కి వెంకటేశ్వర్లు, జగ్రిపోతుల వెంకన్న, పి వెంకన్న, రాజేందర్, సిహెచ్ శ్రీనివాస్, సందీప్, వీరేందర్ తదితరులు.

## అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు

-(మీ వార్త ప్రతినిధి విష్ణు) ఏప్రిల్ 2



-హత్నూర మండలం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు ఉచితంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల్లో రేషన్ బియ్యం అందిస్తున్నాడు కరోనా కష్టకాలం నుంచి 5 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా అదనంగా ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ ఒకరికి ఆరు కిలోల చొప్పున ఇస్తూ మొత్తం తామే ఇస్తున్నామని మంత్రుల చేత నిరాడంబరంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నట్టుగా ప్రజల్ని నమ్మించి మభ్య పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని తీవ్రస్థాయిలో విమర్శించారు ఈ పథకం 2028 వరకు కొనసాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు.

## ఆచూకీ తెలిస్తే తెలపండి..

మీ వార్త పరకాల ప్రతినిధి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన ఆరుట్ల సంపత్ (46) మంగళవారం సాయంత్రం బయటికి వెళ్లి ఎటో వెళ్లిపోవడం జరిగిందని అతడు కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన బయటికి వెళ్లినప్పుడు గోధుమ రంగు చుక్క నీలిరంగు లుంగి మెడలో టవల్ వేసుకొని ఉంటాడని ఎవరికైనా కనబడితే 8374237205, 900 0 12 1 8 4 4 నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి..



మీ వార్త పరకాల ప్రతినిధి

తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార యోధుడు, మొగలుల దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు, తెలంగాణ ప్రాంత ఐకమత్యాన్ని కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక కులానికో మతానికో కాకుండా తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాని కాపాడిన వీరుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై ఉండాలని కోరారు. ఆయన వర్ధంతిని, జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక శ్రీనివాస్ గౌడ్, తడక ఈశ్వరయ్య గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, మూల రాజు గౌడ్, తడక శ్రీనివాస్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్, గట్టు దేవేందర్ గౌడ్, బొల్లెపల్లి బుచ్చన్న గౌడ్, కిరణ్ గౌడ్, శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, మార్క శ్రీను, మార్క స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఆర్మీ జవాన్లకు అంజన్నల ఆశీస్సులు

కుంటాల మండల్ ఏప్రిల్ 02 మీ వార్త ప్రతినిధి గజేంద్ర



కుంటాల గ్రామం ఇటీవల అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగలు పొందిన ప్యాదరీ శ్రీనివాస్ అరిగేలా అరుణ్ లను సన్మానించిన కుంటాల సన్నిధానం అంజన్న స్వాములు ఆర్మీ జవాన్లకు అంజనేయ స్వామి కటాక్షాలు ఉండాలని పూజలు చేసి స్వామి వారికీ హారతి నైవేద్యం సమర్పించారు ఈ సందర్భంగా గురు స్వాములు బుజంగం గణపతి గురు స్వామి ధోనిగామ రాజు ఒడ్నామ్ రమేష్ నవీన్.మాట్లాడుతు కుంటాల యువతి యువకులు మంచి మార్గంలో గొప్ప లక్షలతొ ముందుకూ వెళ్లాలని. శ్రీరామ నవమి ఉత్సవలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన శ్రీరాముని కళ్యాణం కమనీయ ఉత్సవ దర్శనం భాగ్య పొందాలని స్వాములు గ్రామ ప్రజలకూ తెలియజేరు... శ్రీ రామ నవమి ఉత్సవాల కొరకు శాంతినికేతాన్.స్కూల్ సైనిక్. గురుకుల నవోదయ కొంచింగ్ సెంటర్ యాజమాన్యం తరుపున ఆరు వేల రూపాయలు ఉత్సవా కమిటీ సభ్యులకు అందజేశారు

# ముగిసిన పదవరగతి పరీక్షలు

ఏప్రిల్ 02 కుంటాల మండల్ ప్రతినిధి గజేంద్ర




కుంటాల మండల కేంద్రంలో ఆదర్శ పాటశాలలో ముగిసిన పదవ తరగతి పరీక్షలు మార్చ్ 22 నుండి ఏప్రిల్ 02 వరకు జరిగిన పదవ తరగరితి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని సీఎస్ రాజేశ్వర్ తెలిపారు.

# గొల్లమాడ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు అగ్నివీర్ కొలువులు

కుంటాల మండలం ఏప్రిల్ 2 మీ వార్త ప్రతినిధి




ఇటీవల విడుదలైన ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ లో కొలువులు సాధించిన గొల్లమాడ గ్రామానికి చెందిన లంబడి (ఎలిశెట్టి ) గంగాధర్ – లక్ష్మి దంపతుల కుమారుడు నందకిశోర్ మరియు తోట నడ్పి లస్మన్న – ముత్తవ్వ ల కుమారుడు లక్ష్మణ్ లు ఇండియన్ ఆర్మీ లో కొలువు సాధించారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఒకే సారి ఆర్మీ లో సెలక్ట్ కావడం వల్ల వేద వ్యాస జ్ఞాన పాఠశాల తరుపున చిరు సన్మానం చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బైరి మహేష్, సెక్రటరీ అంచెట్టి మహేష్, ప్రిన్సిపాల్ ఒలికిరి సుధాకర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కొట్టె రాజేశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం పంపిణీలో సొమ్ము ఒకరిది సోకొకరిది లా ఉంది రాష్ట్ర ప్రభుత్వం తీరు:

ఇచ్చేది చారేడు ప్రచారం బారేడు

బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.

ప్రతి రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి అని డిమాండ్

– మీ వార్త ప్రతినిధి విష్ణు ఏప్రిల్ 2 సంగారెడ్డి జిల్లా స్టాపర్ –





ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులో సన్న బియ్యం ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈరోజు భారతి నగర్ డివిజన్లోని బి హె ఇ ఎల్ యందు రేషన్ షాపు పరిశీలన చేశారు. రాష్ట్రంలో రేషన్ షాప్ లో ఇస్తున్న ప్రతి మనిషికి 6 కేజీలు ఇస్తున్న సందర్భంలో కేంద్రం వాటా 5కేజీ ల బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కేజీ ఇస్తున్నారు అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది చారడు ప్రచారం బారెడుఅన్నట్టు ఉంది అని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకంలో ప్రతి రేషన్ దుకాణం వద్ద నరేంద్ర మోడీ చిత్రపటం ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ రేషన్ అని నినాదంతో ప్రజలందరికీ ఎక్కడైనా బియ్యం తీసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గోదాముల్లో గోన సంచి బరువును కూడా కలిపి డీలర్లకు ఇవ్వడం జరుగుతుందని ఆ విధంగా ఇవ్వడం వల్ల ప్రతి రేషన్ డీలర్లు కేజీ నుండి రెండు కేజీల వరకు నష్టపోవాల్సి వస్తుందని దీనిని కూడా సరిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రవీణ్, పటాన్చెరు నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, వీరేష్, ఆనంద్, మరియు కార్యకర్తలు కృష్ణారెడ్డి, కృష్ణ మూర్తి చారి, యాదగిరి, రాజు రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు



ఏప్రిల్ :02:(మీ వార్త : తుంగతుర్తి) తిరుమలగిరి::

తిరుమలగిరి మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీకి చెందిన కటారి నరసింహ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబం వీధిన పడిందని విషయం తెలుసుకున్న తిరుమలగిరి ముంద్రాయి లయన్స్ క్లబ్ సభ్యులు కటారి నరసింహ కుమార్తెకు పోస్ట్ ఆఫీస్ లో అమ్మాయి పేరు మీద 5016 రూపాయలు దాత కాకి వెంకటరెడ్డి మరియు లయన్ పద్మారెడ్డి 2వేల రూపాయలు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ 1వెయ్యి రూపాయలు,కాసర్ల జహెంద్ర సింహరెడ్డి జన్మదిన సందర్భంగా 2వేల రూపాయలు,మొత్తం 10వేల 16 /రూపాయలు పోస్ట్ ఆఫీస్లో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి పత్రాలను వారికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడు సోమేష్,కార్యదర్శి గణేష్,కోశాధికారి రమేష్,రామచంద్రన్ గౌడ్ మాజీ అధ్యక్షుడు పద్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కాకి వెంకటరెడ్డి,సుందర్,బుక్క శ్రీను,అయిత శ్రీను,గిరిగౌడ్,దాతలు ఎవరున్నా సహాయం చేయాలనుకుంటే తిరుమలగిరి లయన్ క్లబ్ ను సంప్రదించగలరని ప్రకటించారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ల మూడు నెలల వేతనాన్ని వెంటనే ఇవ్వాలి.

– ఉపాధి హామీ కూలీలకు రెండు నెలల బకాయిలు వెంటనే ఇవ్వాలి.

– వారం రోజుల్లో బకాయిలు ఇవ్వకుంటే కలెక్టర్ ను ముట్టడిస్తాం.

– పనిచేయండి.. కూలి అడగకండి. అధికారుల నోటి దురుసుతనం మానుకోవాలి.

– పని ప్రదేశంలో మంచినీళ్లు, టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమకూర్చాలి.

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్.

మీ వార్త ఏప్రిల్ 2 సంగారెడ్డి జిల్లా స్టాపర్ విష్ణు

సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల బృందం పర్యటించడం జరిగింది.కూలీలు వారి సమస్యలను బృందం నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ. 2005లో ఉపాధి హామీ చట్టం వచ్చిందని,2006 నుండి ఉపాధి హామీ పనులు కూలీలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ధరలు పెరిగినప్పుడల్లా కూలి పెంచాలని చట్టాలు చెబుతున్న పాలకులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ ల మూడు నెలల వేతనాలు ఉపాధి కూలీల రెండు నెలల పని బకాయిలు వెంటనే ఇవ్వాలని,పనిచేసిన 15 రోజుల్లో ఉపాధి హామీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతుంటే చట్టాన్ని అమలు చేసేటువంటి అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని అన్నారు.కూలీలకు ప్రతినెల డ్వాక్రా చిట్టీలు ఇతర కుటుంబ ఖర్చులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతి 15 రోజులకు ఒకసారి కచ్చితంగా ఉపాధి హామీలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని చట్టం చెబుతున్న పాలకులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పని ప్రదేశంలో మంచినీళ్లు టెంట్లు మెడికల్ కిట్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని వడదెబ్బతో కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. వేసవికాలంలో నేల గట్టిగా ఉండడంతో చేతులకు బొబ్బలు వస్తున్నాయని సమ్మర్ అలవించును 30 నుండి 40 శాతం ఇవ్వాల్సినటువంటిది కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, సమ్మర్ అలవెన్స్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఎంపీల వేతనాలు లక్ష నుండి లక్ష 40 వేలకు పెంచుకున్నారని, ఎంపీలు పార్లమెంటు సమావేశాల సందర్భంగా రోజుకు అలవెన్స్ 2000 నుండి 2500 పెంచుకున్నారని, కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసినప్పుడు కూలీలకు బడ్జెట్లో సంవత్సరానికి రెండున్నర లక్షల కోట్లు ఎందుకు కేటాయించి రోజు కూలి 600 ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు.(NMMS) నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం వెంటనే రద్దు చేయాలని,పనిచేసిన తర్వాత కూలీలు ఫోటోల కోసం ఒంటిగంట వరకు పని ప్రదేశంలో ఉండాల్సి వస్తుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





ప్రతి 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని, అధికార యంత్రాంగం చొరవ చూపాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మమ్మ, మధు, సుభాష్, అంజయ్య, గాలయ్య, సరిత, వాహేదాబి, యాదమ్మ, మంజుల, రిజ్వాన, వీరన్న, కిష్టయ్య, గిరిజ, మహేందర్, శ్రీనివాస్, రాములు, నాగలక్ష్మి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి

ఏప్రిల్:02:(మీ వార్త: తుంగతుర్తి)

తిరుమలగిరి: మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే – అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాధికారం కోసం ఎలాంటి ధన బలం అదేవిధంగా పూర్వ తన కుటుంబ రాజకీయ బలం లేకున్నా నమ్ముకున్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ మిత్రులు,నాయకులు కార్యకర్తలతోటే ఒక గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి ఔరంగాజేబు మీద కొట్లాడి భువనగిరి కోటతో పాటు 26 కోటాలను చేజిక్కించుకొని బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని సేవలను కొనియాడారు. పాపన్న గౌడ్ ఆశయాలను ఈతరం బహుజన కులాలు ఏకమై ముందుకు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్.సీపీఐయం పార్టీ నాయకులు కడెం లింగయ్య యాదవ్.బిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్ కుమార్,ఆర్ఎంపీ వైద్యులు రామచంద్రన్ గౌడ్,గిరి గౌడ్,సాయి గౌడ్,గిల కత్తుల మల్లయ్య గౌడ్,గిలకత్తుల హనుమంత్ గౌడ్,కారుపోతుల నరేష్ గౌడ్,అనంతుల నరేష్ గౌడ్,కొంపెల్లి వీరమల్లు గౌడ్,పానుగంటి శ్రీను, మురళి,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# బహుజన యుద్ధ వీరుడికి ఘన నివాళులు అర్పించిన జై గౌడ సంక్షేమ సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్

ఏప్రిల్ :02:(మీ వార్త : తుంగతుర్తి)

తుంగతుర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నివాళులు అర్పిస్తూ సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ గీత కార్మిక కుటుంబంలో పుట్టి 16 వ శతాబ్దంలో దొరలను జాగిరుదారులను మొగల్ సైన్యాన్ని ముక్కుతిప్పలు పెట్టిన పోరాట ధీరుడు ఆపన్నగౌడ్ బహుజన రాజ్యాధికారం కోసం 12. మందితో మొదలుపెట్టి 12వేల మంది సైన్యాన్ని తయారుచేసి ఎన్నో కోటలను ఆక్రమించి పేదలకు పన్ను లేకుండా చేసిన మహోన్నత వ్యక్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఒక సామాన్యుడు మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని రాజై పేద ప్రజల గుండెల్లో రాజుగా నిలిచిపోయిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జై గౌడ సంక్షేమ సంఘం సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ అన్నారు



# రాంగ్ రూట్ ప్రయాణం... ప్రమాదాకారం సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

రహదారి ప్రమాదాల ప్రత్యేక నియంత్రణకు చర్యలు

మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్

రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాహన చోదకులకు రాంగ్ రూట్ ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్ఐ తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు.గత పది రోజుల్లో రాంగ్ ప్రయాణం చేసిన 150 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.




# పారదర్శకం గా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలు :

: రాష్ట్ర హౌసింగ్ ఏం డి విపి గౌతమ్

– రాష్ట్ర వ్యాప్త అదనపు కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్ లతో దృశ్యమాధ్యమం ద్వారా సమీక్ష...

పారదర్శకం గా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర హౌసింగ్ ఏం డి విపి గౌతమ్ అన్నారు.



బుధవారం రాష్ట్ర వ్యాప్త అదనపు కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్ లు ఏం పి డి ఓ లతో హైదరాబాద్ నుండి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో పాటించాల్సిన విధి విధానాల పై దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశం లో సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈసందర్భం గా ఏం డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపికలు జరిగినప్పటికీని మరో మారు పక్కా గా నిర్ధారించి జాబితా తయారు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రక్రియ మొదలైందని అర్బన్ ప్రాంతాల్లో ప్రారంభించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ రాజేశ్వర్ లతో పాటు టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక హాస్పిటల్ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి





**మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్**

సూర్యాపేట జిల్లా కేంద్రం..వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని టిపిసిసి రాష్ట్ర నాయకులు రాం రెడ్డి సర్వోత్తం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వినాయక హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు,,,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు. వినాయక హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. వినాయక హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అలాగే ముందు ముందు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, చంచల నిఖిల్, రాంబాబు, సాయి నేత, హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎన్ వి రావు, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ మీనా, మహేష్, రాము, జ్యోతి, సునిత,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయ ఐఐటి

# ఒలింపియాడ్ కిండర్ గార్టెన్ కన్వోకేషన్ 2025

**మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్**

సూర్యాపేట జిల్లా కేంద్రం.. తమ స్కూల్ నందు చిన్నారులకు చదువుతో పాటు బారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేర్పిస్తూ జయ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ చిన్నారులకు చక్కని సంస్కారం అందిస్తుందని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం జయ ఒలింపియాడ్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ 2025 కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు మాట్లాడుతూ తమ స్కూల్ నందు విద్యార్థులకు విద్యతో పాటు వినయం, క్రమశిక్షణ, మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జయ స్కూల్ 2012 నుండి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటి పరీక్షలలో ఎల్లప్పుడూ ప్రథమ స్థానంలో నిలుస్తూ అనేక అవార్డులు సాధించిందని అన్నారు. జయ స్కూల్ నుండి ఎటువంటి ప్రచార ఆర్బాటం గాని , డోర్ టు డోర్ ప్రచారం గాని చేయకుండా అడ్మిషన్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. గత 13 సంవత్సరాల నుండి జయ స్కూల్ సూర్యాపేట జిల్లా లో ఒక బ్రాండ్ నేమ్ గా విద్యారంగంలో జయకేతనం ఎగురవేస్తుందని, అందుకు సహకరిస్తున్న అధ్యాపక బృందానికి, ఎల్లవేళలా మద్దతు ఇస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలిపారు. చిన్నారులకు తల్లిదండ్రులు ఇంటివద్ద సెల్ ఫోన్ ఇవ్వకుండా కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు చదివించాలని అన్నారు. విద్యార్థులకు ప్రతి చోట జమ ఖర్చులను పిల్లలకు నేర్పించాలని తద్వారా వారికి అకౌంట్స్ తెలుస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కిడ్స్ కు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను డైరెక్టర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అందరిని అలరించాయి.




# ఆటో పరిశ్రమకు గుడ్‌న్యూస్..

# కీలక నిర్ణయం దిశగా భారత్!

భారతదేశం- అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకోవచ్చు. అమెరికన్ ఆటో విడిభాగాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం వీటిపై 10 శాతం నుండి 15 శాతం వరకు కస్టమ్స్ సుంకం విధిస్తున్నారు. దీని సగటు రేటు 11 శాతం. అమెరికా ఆటో విడిభాగాల ధర ఎక్కువగా ఉండటం వల్ల వాటిపై సుంకాలను తొలగించినప్పటికీ, భారత మార్కెట్లో దేశీయ పరిశ్రమకు ఎటువంటి హాని జరగదని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇటీవల భారతదేశం – అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చర్చ జరిగింది. దీనిలో ఆటోమొబైల్స్ కంటే ఆటో విడిభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక, ప్రభుత్వం అధికారులు తెలిపిన ప్రకారం.. భారతదేశం అమెరికా నుండి పెద్ద మొత్తం లో దిగుమతి చేసుకోని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించే విషయాన్ని కూడా పరిశీలిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ అడుగు వేస్తున్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు 7 బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను అమెరికాకు ఎగుమతి చేస్తుంది. ఇది మొత్తం ఎగుమతుల్లో మూడో వంతు. అదే సమయంలో భారతదేశం అమెరికా నుండి వి1.5 బిలియన్ల విలువైన ఆటో విడిభాగాలను దిగుమతి చేసుకుంటుంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశం దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే, అది వాణిజ్య సంబంధాలను మరింత సమతుల్యం చేయగలదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం ఆటో విడిభాగాల దిగుమతి సుంకం ప్రణాళిక ప్రభావాన్ని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ అంశంపై గత వారం న్యూఢిల్లీలో రెండు దేశాల అధికారులు సమావేశమయ్యారు. అక్కడ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మరింత వ్యూహంపై అంగీకారం కుదిరింది. దీని కింద రాబోయే వారాల్లో ఒక రౌండ్ వర్చువల్ సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి దశను 2025 చివరి నాటికి



# గాల్లో ఎగిరే ట్యాక్సీలు వచ్చేశాయ్..

# ప్రత్యేకతలు తెలిస్తే మైండ్ బ్లాంక్

గాల్లో తేలిపోయే టెక్నాలజీ వచ్చేసింది. హాయిగా.. హుషారుగా గాల్లో చక్కర్లు కొట్టే వండర్ ఫుల్ ఫీల్‌ను సొంతం చేసుకోవాలనుకుంటే చలో చైనా అనాల్సిందే. ఇలా గాల్లో ఎగిరే ట్యాక్సీలకు చైనా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఎస్..చైనాలో పైలట్ అవసరంలేని ఫ్లయింగ్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తున్నారు . అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అందుకు అనుమతిని కూడా ఇచ్చేసింది . ఆకాశ వీధిలో ఎంచక్కా చక్కర్లు కొడుతోన్ ఎగిరే ట్యాక్సీల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది.మామా ..ఇట్టాంటి ట్యాక్సీలు మన దగ్గర ఎప్పటికి వస్తాయంటూ కామెంట్ల మోత కూడా మోగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ , క్వాంటమ్ కంప్యూటింగ్, వంటి వాటితో పాటు తక్కువ ఎత్తు లో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్.. ఫ్లయింగ్ కార్లను ప్రమోట్ చేస్తోంది చైనా . ఈహ్యాంగ్ హెూల్డింగ్స్, హెఫీ హే రెండు ఎయిర్ లైన్ సంస్థలు ఫ్లయింగ్ ట్యాక్స్ పర్మిషన్ దక్కించుకున్నాయి. అర్బన్ ఏరియాల్లో , టూరిస్ట్ స్పాట్లలో ఫ్లయింగ్ ట్యాక్సీల సందడి అల్రెడీ మొదలైంది. స్థానికులే కాదు విదేశీయులు కూడా ఫ్లయింగ్ ట్యాక్సీలను చూసి ఫిదా అవుతున్నారు. గమ్మత్తుగా వుందని గాల్లో తేలిపోతున్నారు. గాల్లో ఎగిరే వాళ్లకు ఆనందం. ఫ్లయింగ్ ట్యాక్సీ ఆపరేటర్లకు ఆదాయమే ఆదాయం. ఆదిలోనే క్రేజ్ అదిరిపోతుంది. ఫ్లయింగ్‌ట్యాక్స్ ప్రాజెక్ట్‌తో దండిగా రాబడి పెంచుకునేలా ప్రమోషన్ పై ఫోకస్ పెట్టింది చైనా. గాల్లో ఎగిరే ఈ ఫ్లయిట్లను చూసి అబ్బురపడిన అరబ్బులు అల్రెడీ బారీగా ఆర్డర్లు ఇచ్చారనేది టాక్.



## పోలీసులతో ప్రజలు

## మమేకమై ఉండడం కొరకే పోలీస్ ప్రజా భరోసా...

**పట్టణ సిఐ పి.వీర రాఘవులు..**




**మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి షేక్ జహీర్**

పోలీసులతో ప్రజలు మమేకమై ఉండడం కొరకే పోలీస్ ప్రజా భరోసా అని పి. వీరరాఘవులు అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 23వ వార్డు రాజీవ్ నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు మొట్టమొదటగా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని రాజీవ్ నగర చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగిందని యువత చెడు అలవాట్లకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు. యువత పోలీస్ రికార్డులలో ఒక్కసారి పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు,విదేశాలకు వెళ్లే విషయంలో పాస్పోర్ట్, వీసా పొందే అనుమతులు ఉండవని ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు. మహిళలను వేధిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్ష పడేలా పోలీస్ దర్యాప్తు ఉంటుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపద్దని చిన్నపిల్లలకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకోవాలని, గంజాయి,మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి అలవాట్లు పడితే జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురి కాకుండా బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వన్ టౌన్ ఎస్సై ప్రవీణ్,ఏ ఎస్ఐ వెంకన్న,స్థానిక వార్డు నాయకులు వల్దాస్ జానీ,వల్దాస్ దేవేందర్, వల్దాస్ ఉపేందర్,ఐడి పార్టీ కరుణాకర్, కృష్ణ, సైదులు, మధు, సొందు, మేఘ్య తదితరులు పాల్గొన్నారు.

## గామోద్యోగ్ వికాస్ యోజన 2024-25

## పథకం ద్వారా యంత్రాల పంపిణీ

**జగిత్యాల :** కుల వృత్తిని బలోపేతం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయనున్న పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ కోరారు. కుంభార సశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకంలో ఆధునిక యంత్రంపై కుండలు తయారీలో శిక్షణ పొందిన 20 మంది లబ్ధిదారులకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమ కమిషన్ ఆధ్వర్యంలో మంజూరైన యంత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం జగిత్యాల జిల్లా కుమ్మరి సంఘం ఏర్పాటు చేసింది.. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని దరూర్ క్యాంపు లోని కుమ్మరి సంఘం భవనంలో మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ చేతుల మీదుగా ఆదునిక యంత్రాలను పంపిణీ చేయడంతో పాటు శిక్షణ పొందిన సర్టిఫికేట్లను అందజేసి మాట్లాడారు కుమ్మర కుల వృత్తిని బలోపేతం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయనున్న పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కుమ్మరులు తయారు చేసిన కుండలను, ఇతర పాత్రలను విక్రయించేలా ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి మహిపాల్, కోశాధికారి సిరికొండ రాజన్న, మెట్ పల్లి, ధర్మపురి డివిజన్ అధ్యక్షులు మర్రిపెల్లి శంకర్, రాధారపు రాజేశం, నాయకులు సిరికొండ శ్రీనివాస్, మొండయ్య, రమేష్, నరేష్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం

## ఎస్పి అఖిల్ మహాజన్



**అదిలాబాద్ :** మహిళలకు ఎలాంటి సమస్యలున్న ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలి మహిళలు కళాశాలల నందు ఉద్యోగ స్థలాల నందు వేధింపులపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలి. షీ టీం ను సంప్రదించవలసిన నెంబర్ 8712659953 గత నెలలో జిల్లా వ్యాప్తంగా 34 అవగాహన కార్యక్రమాలు, 3 – ఈ పెట్టి కేసులు, 1 ఎఫ్ఐఆర్ కేసు నమోదు: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలియజేశారు. మహిళలు, విద్యార్థిని లకు ఉద్యోగస్థలాల నందు కళాశాలల నందు ఎలాంటి సమస్యలున్న వేధింపులు ఉన్న జిల్లా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. షీ టీం బృందాలని సంప్రదించడానికి 24 గంటలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ను 8712659953 తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గత నెలల నందు 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఫిర్యాదులు అందిన వాటిలో మూడు ఈ పెట్టి కేసులు మరియు మావల పోలీస్ స్టేషన్ నందు ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఐదుగురు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా గల అన్ని పాఠశాలలు కళాశాలలో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థినిలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, మహిళలపై సైబర్ నేరాలు జరుగు పద్ధతులను, మహిళా చట్టాలపై నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు.



## మ్యాడ్ హీరోతో కొత్త సినిమాని ప్రకటించిన నిహారిక.. అమ్మడి ప్లానింగ్ మామూలుగా లేదు..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. జొన్నలగడ్డ చైతన్యతో విడిపోయిన తర్వాత కొన్నాళ్లు వేదాంతం వల్లించిన నిర్మాత ఇప్పుడు కెరీర్‌లో స్థిర పడేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తుంది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు.



## వీరమల్లు సందేహాలు తీరినట్టే

పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. విఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.

# హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పోలీసుల తీరుపై విద్యార్థులు, ప్రొఫెసర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.





## హీరోయిన్ శ్రీలీలకు ముఖ్యమంత్రి బహుమతి .. ఎందుకంటే?

పెళ్లి సందడి తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది శ్రీలీల. ఇటీవలే నితిన్ సరసన రాబిన్‌హుడ్ మూవీతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఉగాది కానుకగా రిలీజై థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లోనూ అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ సిక్కింలో జరుగుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ అంతా కలిసి ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సినిమా షూటింగ్ కోసం సిక్కింను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల, అనురాగ్ బసుకు తమ రాష్ట్ర సంప్రదాయం ప్రతిబింబించేలా బహుమతులు అందజేశారు. అంతేకాకుండా మూవీ షూటింగ్ సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్తాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎంఓ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనురాగ్ బసు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తామని వెల్లడించారు. ఇక్కడ షూటింగ్ సమయంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతు, ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉందని కార్తీక్ ఆర్యన్ అన్నారు. మాకు భద్రత కల్పించినందుకు సిక్కిం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా షూటింగ్ సజావుగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిక్కింలోని ప్రకృతి దృశ్యాలు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తనను ఆకర్షించాయని హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఈశాన్య రాష్ట్రానికి తన మొదటి పర్యటనను నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

printed by SHIVA PRASAD , published by SHIVA PRASAD and owned by SHIVA PRASAD , printed at Shiva sai graphics offset printers, door no: 8-80, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS. published at door no: 5-12, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TS-27-0016491